క్లుప్తంగా

సీతక్కకు సన్మానం



ములుగు: భారత్ జోడో యాత్రలో భాగంగా రాహుల్ గాంధీతో కలిసి పాదయాత్రలో పాల్గొన్న ఏఐసీసీ మహిళా ప్రధానకార్యదర్శి, ఎమ్మెల్యే డాక్టర్ ధనసరి సీతక్కను బుధవారం క్యాంపు కార్యాలయంలో నాయకులు శాలువాతో కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్ గాంధీతో గడపడం సంతోషకరమని అన్నారు. భారత్ జోడో యాత్ర చరిత్రలో చెరిగిపోని ముద్ర వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్, మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్‌పాషా, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ మర్రి రాజు, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి సుమన్‌రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండీ అజ్జు, గ్రామ కమిటీ అధ్యక్షుడు జనగాం నాగరాజు, నల్లెల భరత్‌చంద్ పాల్గొన్నారు.

సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలి

ములుగు రూరల్: మధ్యాహ్న భోజన కార్మికుల, అంగన్‌వాడీ టీచర్ల, ఆశవర్కర్ల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలని ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు కార్మికులతో కలిసి ఎమ్మెల్యే సీతక్కకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం వినతిపత్రం అందజేశారు. సీఎం కేసీఆర్ వంట కార్మికులకు గౌరవ వేతనం రూ.3 వేలు అందిస్తామని హామీ ఇచ్చి అమలు చేయడం లేదని అన్నారు. ఆశాలకు రూ.10 వేల వేతనం అందించి విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు జంపాల రవీందర్, సీఐటీయూ నాయకుడు రత్నం రాజేందర్ పాల్గొన్నారు.

ధాన్యం డబ్బులు రాక ఇబ్బందులు

ఏటూరునాగారం: రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో విక్రయించిన ధాన్యానికి డబ్బులు రాక ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం జీసీసీ, ఐకేపీ, పీఏసీఎస్ తదితర యజమాన్య కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి నెల రోజులు దాటినప్పటికీ ఇంత వరకు డబ్బులు రాలేదన్నారు. రైతులు వడ్డీలకు తెచ్చిపంటలను సాగు చేస్తే ఈ డబ్బులు ఇవ్వడంలో అధికారులు తాత్సరం చేయడం సరికాదన్నారు. వెంటనే డబ్బులు ఇవ్వాలన్నారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, ఆయూబ్, ఎల్లయ్య, సులేమాన్, ఖలీల్, సరికొప్పుల శ్రీను, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

టీచర్ రాజేశ్వరిని సస్పెండ్ చేయాలి



వెంకటాపురం(కె): చిరుతపల్లి బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులపై అసభ్యకరంగా ప్రవర్తించిన టీచర్ రాజేశ్వరిని తక్షణమే సస్పెండ్ చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి టీఎల్ రవి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చిరుతపల్లి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమవుతున్న ఎవరు పట్టించుకోవటం లేదని అన్నారు. సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వంశీ, సిద్దు, హేమంత్ తదితరులు ఉన్నారు.

ధ్యానంతో మానసిక ఒత్తిడి దూరం

కాళేశ్వరం: పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ మూమెంట్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 'దేవాలయాలే..ధ్యానాలయాలు' అనే ప్రాజెక్టు కార్యక్రమం ప్రాజెక్టు ఇన్‌చార్జ్ చింత అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో కాళేశ్వరంలోని దేవస్థానం వసతి గృహంలో బుధవారం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. ధ్యానంతోనే సంపూర్ణమైన ఆరోగ్యం లభిస్తుందన్నారు. దేవాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గోదావరి తీరంలో, ఆలయ పరిసరాల్లో జంతు బలులు చేయరాదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ధ్యానం మానసిక ఒత్తిడిని దూరం అవుతుందన్నారు. పిరమిడ్ ట్రస్టు బ్రాహ్మణ రత్న మారం శివప్రసాద్, ట్రస్టు జిల్లా అధ్యక్షుడు ఎంఏ రహీం, పిరమిడ్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు అంతుల రమేష్‌బాబు, పిరమిడ్ సొసైటీ సభ్యులు రామకృష్ణ, విఠల్, గంధం రాజు, తిరుపతిరెడ్డి, లచ్చిరెడ్డి, ప్రవీణ్, కృష్ణవేణి, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన జాతరలు



పూజలు చేస్తున్న పూజారులు



తోరణాలు కట్టేందుకు డోలు వాయిద్యాలతో వస్తున్న పూజారులు



చెలపేయను సమ్మక్క పూజారులకు అప్పగిస్తున్న చర్పా వంశస్తులు

ఎస్ఎస్ తాడ్వాయి: మండలంలోని బయ్యక్కపేట సమ్మక్క పుట్టినింటిలో సమ్మక్క జాతరను చంద వంశస్థుల ఆధ్వర్యంలో బుధవారం గుడిమెలిగె పండుగ ప్రారంభించారు. గ్రామ పొలిమేరలో తోరణాలు కట్టి అష్టదిగ్బంధనం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. నేడు (గురువారం) గ్రామం సమీపం నుంచి సమ్మక్క తల్లిని పూజారులు గద్దెపై ప్రతిష్ఠించనున్నారు. శుక్రవారం భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారన్నారు. శనివారం అమ్మవారు తిరిగి వన ప్రవేశం చేయనున్నట్లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో తలపతులు బాబురావు, కిషన్, రఘుపతిరావు, పరమయ్య, శేషగిరి, గోపాల్‌రావు పాల్గొన్నారు.

చర్పా వంశస్తుల మొక్కులు

మండలంలోని ఊరట్టం గ్రామానికి చెందిన చర్పా వంశస్తులు మేడారం సమ్మక్క పూజారులకు మొక్కుగా చెలపేయ అప్పగించారు. చర్పా వంశీయులు చెలపేయకు పసుపు, కుంకుమతో అలకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దివంగత మాజీ ఎమ్మెల్యే చర్పా బోజారావు హయాంలో ఆనవాయితీగా సమ్మక్క పూజారులకు చెలపేయను మొక్కుగా చెల్లించేవారని, అదే ఆనవాయితీని ఆయన కుమార్తెలు, అల్లుళ్లు కొనసాగిస్తున్నారు.

కీకారణ్యంలో ఆదివాసీల జాతర

ఏటూరునాగారం: దట్టమైన కీకారణ్యంలో ఆదివాసీల జాతర మొదలైంది. బుధవారం గోవిందరాజులు, సారలమ్మ, నాగులమ్మ గద్దెపై కొలువుదీరారు. ఈ జాతరను చూసేందుకు ఛత్తీస్‌గఢ్, ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు చేరుకుంటున్నారు. మండలం కొండాయి గ్రామంలో అటవీ ప్రాంతంలో ఈ జాతర నిర్వహిస్తారు. ముందుగా కొండాయి నుంచి గోవిందరాజుల పడిగెను పూజారులు జనార్ధన్, గోవర్ధన్, బాబు, నాగేశ్వర్‌రావు, రాజారాంలు దొడ్లలోని సారలమ్మ గుడికి తీసుకువస్తారు. అక్కడి నుంచి సారలమ్మ ప్రధాన పూజారులు కాక వెంకటేశ్వర్లు, కాక భుజంగరావులతో కలిసి మల్యాలలోని సమ్మక్క గుడికి చేరుకుంటారు. మార్గమధ్యలో చంద వంశస్తుల మర్యాదను పుచ్చుకొని కొండాయిలోని గోవిందరాజుల గుడికి చేరుకుంటారు. అక్కడి నుంచి గోవిందరాజులు, సారలమ్మ, నాగులమ్మను తీసుకొని గద్దెలకు చేరుకోవడంతో జాతర మొదలవుతుంది.

షాపుల ఏర్పాటు

జాతరకు వచ్చే భక్తుల కోసం కొండాయిలో పలు షాపులు వెలిశాయి. భక్తులకు కూల్‌డ్రింక్స్, ఇతర ఆహార వస్తువులను విక్రయించేందుకు స్టాల్స్‌ను వ్యాపారులు ఏర్పాటు చేసుకున్నారు. అలాగే ఛత్తీస్‌గఢ్, ఇతర ప్రాంతాల నుంచి ప్రైవేటు వాహనాల్లో భక్తులు చేరుకుంటున్నారు.

కొలువుదీరిన సారలమ్మ

కన్నాయిగూడెం: మండలంలోని ఐలాపూర్‌లో జరుగుతున్న రెండో మేడారంగా పులువబడే వన దేవతల జాతర సారలమ్మ రాకతో బుధవారం ప్రారంభమైంది. సర్వాయి గ్రామం నుంచి ఐలాపూర్‌కు పూజారుల, భక్తులు, నల్లెబోయిన వంశస్తులు సారలమ్మను అటవీ మార్గాన ఐలాపూర్‌కు తీసుకోని గద్దెపై ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమం ప్రధాన పూజారులు మోహన్‌రావు, వంశీ, నర్సయ్య, రాజు, సమ్మయ్య, గోవింద్, సంపత్, సదన్‌రావు, నల్లెబోయిన సమ్మయ్య కార్తీక్, తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాడెం బాబు, మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ పాడెం శోభన్, సర్పంచ్ ఆలం శారద, చిరంజీవి, ఎంపీటీసీ నర్సక్క, రాంబాబు, తుడుందెబ్బ జిల్లా నాయకులు పీరీల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సారలమ్మను తీసుకువస్తున్న భక్తులు



గుడి వద్దకు చేరుకున్న పూజారులు

పలువురి మొక్కులు



ఐలాపూర్‌లో నిర్వహిస్తున్న సమ్మక్క–సారక్క జాతర బుధవారం ప్రారంభం కావడంతో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. తహసీల్దార్ భైరి వీరస్వామి, ఎంపీడీఓ ఫణిచంద్ర, ఎస్సై సురేష్, రైతు బంధు జిల్లా అధ్యక్షుడు బుచ్చయ్య దర్శించుకొని మొక్కులు సమర్పించుకున్నారు.

నాగులమ్మ జాతర తేదీల ప్రకటన



జాతర తేదీలను వెల్లడిస్తున్న రామకృష్ణ స్వామిజీ

మంగపేట: మండలంలోని వాగొడ్డుగూడెం పంచాయతీ పరిధిలోని లక్ష్మీనర్సాపురంలోని శ్రీ నాగులమ్మ ఆలయంలో మార్చిలో నిర్వహించనున్న శ్రీ నాగులమ్మ జాతర తేదీలను ఆలయ మేనేజింగ్ ట్రస్టీ (నాగులమ్మ ఉపాసకుడు), ఆలయ ప్రధాన పూజారి బాడిష బాడిష రామకృష్ణ స్వామిజీ బుధవారం ప్రకటించారు. ఈ సందర్భంగా రామకృష్ణ స్వామిజీ మాట్లాడుతూ.. తమ పూర్వీకుల నుంచి వస్తున్న అనవాయితీ ప్రకారంగా ప్రతీ రెండేళ్లకు ఒకసారి పాల్గున శుద్ధపౌర్ణమి రోజున గిరిజన సంస్కృతి సాంప్రదాయబద్ధంగా జాతరను నిర్వహిస్తున్నామన్నారు. మార్చి 07 నుంచి 11 వరకు ఐదు రోజుల పాటు అంగరంగవైభవంగా జారత జరుగుతుందన్నారు. మార్చి 07న మండెమెలుగుట, 08న ఝెర్రట్టల గుట్ట నుంచి సడాలమ్మ, 09న గండొర్రెగ్గు నుంచి సాయంత్రం శ్రీ నాగులమ్మ అమ్మవారు గుడికి చేరుట, అదే రోజు రాత్రి అమ్మవారి కల్యాణం, అమ్మవారి అనుగ్రహంతో నాగులమ్మ ఉపాసకుడు, ఆలయ ప్రధాన పూజారి అగ్నిగుండంలో నడుచుట, 10న అమ్మవారికి భక్తులు మొక్కులు చెల్లించుట, 11న అమ్మవార్లు తిరిగి వనప్రవేశం చేయడంతో జాతర ముగుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు బాడిష నాగరమేష్, నవీన్, కొమరం ధనలక్ష్మి, ముయబోయిన శివ, కొమరం గాయత్రి, సోడి శ్రీను, కుర్సం హేమలత, గిరిజన పూజారులు వడ్డెలు మడకం లక్ష్మయ్య, సోడి సత్యం, కుర్సం పుల్లయ్య, వీరమ్మ, ఈసం సమ్మక్క, రామ్మూర్తి, శివనాగేశ్వరి, రమాదేవి, స్వరూప, చౌళం భవాణి, మడకం సుప్రజ, నార్జున్, వికాస్, రాము, రామకృష్ణ ట్రస్టు సభ్యులు బోడ ప్రవీణ్, శ్రీకాంత్, మహేష్, సంతోష్, ఆదినారాయణ, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

వనదేవతలకు ఎమ్మెల్యే పూజలు



వనదేవతలకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సీతక్క

ఎస్ఎస్‌తాడ్వాయి: రాహుల్‌గాంధీ జోడో పాదయాత్ర విజయవంతమైన సందర్భంగా వనదేవతలకు ప్రత్యేక పూజలు చేసినట్లు ఎమ్మెల్యే సీతక్క తెలిపారు. బుధవారం మేడారంలోని సమ్మక్క–సారలమ్మ వన దేవతలను దర్శించుకున్న ఆమె మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా అమ్మవార్ల బంగారం, చీరెను ఎమ్మెల్యే సీతక్కకు పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, ఎండోమెంట్ ఈఓ రాజేంద్రం, సూపరింటెండెంట్ క్రాంతికుమార్ అందజేశారు. టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవి చందర్, జిల్లా సీనియర్ నాయకుడు బొల్లు దేవేందర్, మండల అధ్యక్షుడు జాలపు అనంతరెడ్డి, తాడ్వాయి సర్పంచ్ ఇర్ప సునీల్ దొరతో పాటు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా సీఎంఆర్ఎఫ్



చెక్కు అందజేస్తున్న నాయకులు

ములుగు: నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్‌కుమార్ అన్నారు. జిల్లాకేంద్రంలో బుధవారం అమ్మ కుటుంబానికి రూ.60వేల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు పోరిక విజయ్‌రాంనాయక్, పీఏసీఎస్ చైర్మన్ చిక్కుల రాములు, మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ ఆదిరెడ్డి, శానబోయిన అశోక్, వేల్పూరి సత్యం, రాజా హుస్సేన్, రాములు, రామల్‌నాయక్, చింతలపూడి నరేందర్‌రెడ్డి, నగేశ్, సాజిద్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధికి కృషి



పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ శ్రీదేవి

ములుగు: ములుగు పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి అన్నారు. ఈ మేరకు మండల పరిషత్ నిధులతో కృష్ణాకాలనీ వెనుకాల చేపట్టిన సీసీ రోడ్డు పనులను బుధవారం ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. ములుగు పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యం అన్నారు. ఎంపీపీ వెంట సుధీర్ యాదవ్, భూక్య మురళీ, సంపత్, మొగిలి, రాజేందర్, అక్రం, కార్తీక్, తదితరులు ఉన్నారు.

ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ ధ్యేయం



భూపాలపల్లి రూరల్: కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న శోభ

భూపాలపల్లి రూరల్: ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కంటివెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ కళ్లెపు శోభ అన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం భూపాలపల్లి మండలంలోని గుడాడ్‌పల్లి గ్రామంలో సర్పంచ్ ఉడుత లక్ష్మితో కలిసి కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అనిల్‌కుమార్, ఎంపీఓ నాగరాజు, మాజీ సర్పంచ్ ఉడుత ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

చిట్యాల: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినిగం చేసుకోవాలని జెడ్పీటీసీ గొర్రె సాగర్, మండల స్పెషల్ ఆఫీసర్ శైలజ అన్నారు. మండలంలోని జూకల్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కంటి చూపు నివారణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగును ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామయ్య, ఏపీఎం మంజుల, సీసీ రమాదేవి, స్థానిక సర్పంచ్ పుట్టపాక మహేందర్, వైద్యులు మౌనిక, జ్యోత్స్న, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు ఉన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు



ఏటూరునాగారం: మినీ జాతర సందర్భంగా చేపట్టిన పనులను ప్రారంభిస్తున్న మంత్రి సత్యవతిరాథోడ్



దొడ్లలోని సారలమ్మకు మొక్కుతున్న మంత్రి



ములుగు రూరల్: చెక్కు అందజేస్తున్న మంత్రి

ఏటూరునాగారం: గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టి సకల సౌకర్యాలను గిరిజనులకు అందజేస్తామని గిరిజన, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. బుధవారం మండలంలోని కొండాయి గ్రామంలో జరిగే మినీ జాతరకు మంత్రి హాజరయ్యారు. ముందుగా దొడ్లలోని సారలమ్మ గుడిలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు సమర్పించారు. ఆతర్వాత కొండాయిలోని గోవిందరాజులు, నాగులమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. కొండాయిలో జాతర జరిగే గోవిందరాజులు, నాగులమ్మ, సారలమ్మ గద్దెలను దర్శించుకొని కొబ్బరికాయలను కొట్టారు. అనంతరం అక్కడ ఉన్న ప్రజలతో నేలపై కూర్చొని వారి బాదలను, కష్టాలను తెలుసుకున్నారు. అనంతరం మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.. మినీ జాతర సందర్భంగా సుమారు రూ.5 కోట్ల ఖర్చుతో జాతర సమీపంలోని ఐటీడీఏ ద్వారా మంచినీటి బోర్లు, విద్యుత్ సరఫరా, రోడ్ల మరమ్మతులు, రంగులు, జాతర వద్ద మౌళిక వసతులు చేపట్టామన్నారు. నాలుగు రోజులు మేడారం జాతరతోపాటు ఈ గ్రామీణ ప్రాంతాల్లోని జాతరకు కావాల్సిన సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు. గిరిజన గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్యను మంత్రి ఆదేశించారు. మినీ జాతర సందర్భంగా చేపట్టిన పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ జగదీశ్, సర్పంచ్, సారలమ్మ పూజారి కాక వెంకటేశ్వర్లు, ఎంపీపీ అంతటి విజయ నాగరాజు, ఐటీడీఏ పీఓ అంకిత్, ఎస్పీ గౌస్‌ఆలం, ఏపీఓ వసంతరావు, డీపీఓ వెంకయ్య, ఆర్‌అండ్‌బీ ఈఈ వెంకటేష్, ఐటీడీఏ ఈఈ హేమలత, గ్రంథాలయ చైర్మన్ గోవింద్‌నాయక్, జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సునీల్‌కుమార్, సారలమ్మ పూజారి కాక భుజంగరావు, గోవిందరాజుల పూజారి జనార్ధన్, గోవర్ధన్, ఐలాపురం సర్పంచ్ మల్లెల రాజేశ్వరి పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

ములుగు రూరల్: కార్యకర్తల కుటుంబాలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మండలంలోని అబ్బాపూర్ గ్రామానికి చెందిన సాయబోయిన యుగేందర్ ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. మృతుడు బీఆర్ఎస్ సభ్యత్వం కలిగి ఉడటంతో రూ.2లక్షల పార్టీ ఇన్సూరెన్స్ చెక్కు మంజూరైంది. దీంతో ఈ చెక్కను యుగేందర్ భార్య మౌనికకు జిల్లా పర్యటనకు వచ్చిన సత్యవతి రాథోడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ గోవింద్‌నాయక్, పల్లా బుచ్చయ్య, ఎంపీపీ గండ్రకోట శ్రీదేవిసుధీర్, పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్‌కుమార్, బైకాని ఓదెలు పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించాలి

ఏటూరునాగారం: మినీ జాతరల సందర్భంగా కొండాయి వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరం ద్వారా మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందించాలని గిరిజన, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. బుధవారం మండలంలోని కొండాయి జాతర వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు. జాతరకు వచ్చే ప్రజల కోసం ఇక్కడ శిబిరం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.

పోలీసు బందోబస్తు మధ్య మంత్రి పర్యటన

మావోయిస్టులకు నిలయంగా ఉన్న కొండాయి, దొడ్ల, మల్యాల, షాపెల్లి వంటి ప్రాంతాల్లో స్త్రీశిశు సంక్షేమ, గిరిజన శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ పర్యటన భారీ పోలీసుల బందోబస్తు మధ్య బుధవారం చేపట్టారు. ఏటూరునాగారం ఏఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆధ్వర్యంలో సీఐ రాజు, ఎస్సై రమేష్, తాహేర్‌బాబా, స్పెషల్ పార్టీ, సీఆర్‌పీఎఫ్ జవాన్ల పర్యవేక్షణలో పర్యటన ప్రశాంతంగా ముగిసింది.

జాతరపై ఆరా..

గ్రామీణ ప్రాంతాల్లో జరిగే జాతరలపై ఎస్పీ గౌస్ ఆలం సారలమ్మ పూజారి కాక వెంకటేశ్వర్లను అడిగి తెలుసుకున్నారు. భక్తులు ఏ మేరకు వస్తారని, ఎన్ని రోజులు ఉంటుందని ఆరా తీశారు. జాతరకు ఎలాంటి ఇబ్బందులు వస్తాయని, పోలీసుల సహకారం ఎప్పుడు ఉంటుందని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు.

క్రీడా ప్రాంగణంలో పరికరాల ఏర్పాటు

ఏటూరునాగారం: మండలంలోని కొండాయి గ్రామ పంచాయతీ పరిధిలోని మల్యాల, దొడ్ల, కొండాయి క్రీడా ప్రాంగణాల్లో ఎలాంటి ఏర్పాట్లు లేవని గత నెల 30న 'సాక్షి'లో ప్రచురితమైంది. దీంతో అధికారులు స్పందించి క్రీడా ప్రాంగణంలో వ్యాయామం చేసే బార్, వాలీబాల్ కోర్టు, ఇతర పరికరాలను ఏర్పాటు చేశారు. కొండాయి సర్పంచ్ కాక వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి సతీష్ క్రీడా ప్రాంగణంలో ఇంకా కావాల్సిన ఏర్పాట్లు చేస్తామని బుధవారం వెల్లడించారు. క్రీడాకారులకు కావాల్సిన అనువైన స్థలాన్ని చదువు చేసి ఇస్తామని, ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు.

సాక్షి ఎఫెక్ట్..



ఏర్పాటు చేసిన వాలీవాల్ కోర్టులు

జిల్లా సరిహద్దులు పరిశీలించిన డీఎస్పీ



మానేరును పరిశీలిస్తున్న డీఎస్పీ రాంమోహన్‌రెడ్డి

మల్హర్: మల్హర్ మండలం తాడిచర్ల–పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఖమ్మంపల్లి మానేరు జిల్లా సరిహద్దులను కాటారం డీఎస్పీ రాంమోహన్ రెడ్డి బుధవారం పరిశీలించారు. అనంతరం తాడిచర్ల గ్రామాన్ని సందర్శించి గ్రామంలోని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏఎమ్మార్ కంపెనీ బ్లాస్టింగ్ పరిశీలించి, వివరాలు సేకరించారు. ఈకార్యక్రమంలో సీఐ రంజిత్‌రావు, కొయ్యూరు ఎస్సై నరేష్ పాల్గొన్నారు.